Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 169

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 11, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ప్రభుత్వ హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీదే




3లో..

- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు
- వ్యవసాయానికి రూ.19.746 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
- విద్యా రంగానికి రూ.21,389 కోట్లు
- మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
- వైద్య రంగానికి రూ.11,500 కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు
- బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు
- విద్యారంగానికి రూ.21389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు
- యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
- వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్
- గృహ జ్యోతికి రూ.2418కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు
- త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ల నియామకాలు
- ఆరు గ్యారంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయింపు
- త్వరలోనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ

# రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్









వివరాలు 2లో..

- రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం
- రూ.29,669 కోట్ల మూలధన వ్యయం

తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు.

హైదరాబాద్,ఫిబ్రవరి10 : తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్ ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యాచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామన్నారు. దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు భట్టి. కాళే శ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెంచుకుటూ వాటిని తెలంగాణ ప్రజలకు భారంగా చేయడం మా విధానం కాదన్నారు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యం అన్నారు. దీనికి అనుగుణంగానే తమ ప్రభుత్వ విధానాలు ఉంటాయని బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశామన్నారు. గత పాల కుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. రైతుల రుణమాఫీపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్

## ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్ల దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. మిగతా 3లో..


## మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ

- సచివాలయం, అమరవీరుల స్థూపం అక్రమాలపైనా విచారణ
- విచారణ తరవాత చర్యలు తప్పవు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి10 : మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తమని, విచారణ తర్వాతే చర్యలుంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి తాము అబద్దాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వనికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతుబంధు వెళ్తుందన్నారు. బీఏసీకి హారీష్ రావును అనుమతించని అంశంపై రేవంత్ రెడ్డి స్పందించారు. బిఏసీ కి హాజరయ్యే పేర్లను బీఆర్ఎస్సే ఇచ్చిందని.. అందులో ఎవరి పెరు ఉంటే వారిని పిలుస్తారన్నారు. హరీష్ రావు అర్ధంపర్ధం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఏసీ లో ఎలాంటి నిర్ణయాలు ఉన్నాయో అవి అమలు అవుతున్నాయన్నారు. తన భాషపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల్ని రేవంత్ తిప్పి మిగతా 3లో..

## ప్రజానాడి



## అన్నదాతలకు భరోసా ఇవ్వని బడ్జెట్

- రుణమాఫీకి బడ్జెట్‌లో మొండిచేయి
- బడ్జెట్‌పై హరీష్ రావు పెదవి విరుపు

3లో..

## కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్

- హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు
- నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ

3లో..


## రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష

- ప్రతి తరలంఓినూ పోరాడుతూనే ఉన్నాం
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కల సాకారం
- జనవరి 22 వేల సంవత్సారాల పాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్ఠలో పాల్గొన్నట్లు మిగతా 3లో..

## ఆవేశంతో సంగేమ్‌లో కత్తి పోట్లు



కోరుట్ల రూరల్ ఫిబ్రవరి 10(ప్రజా మంటలు ) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగేమ్ గ్రామంలో ఆవేశంతో కత్తి తో దాడి చేసిన సంఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడే లా చేసింది. వివరాల్లోకి వెళితే గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకా రం గ్రామానికి చెందిన కారపు వెంకటి, అల్లెపు శ్రీను ఇరుగు పొరు గువారు కారపు వెంకటి ఇంటి ముందు ఉన్న సీసీ రోడ్డును అల్లెపు శ్రీను తవ్వగా ఇది గమనించిన వెంకటి మా ఇంటి ముందు ఎందు కు రోడ్డు తవ్వుతున్నావని శ్రీనును అడగగా దీనితో ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి గొడవ పెరగడంతో ఆవేశానికి గురైన వెంకటి కత్తితో శ్రీను పై దాడి చేశాడు దీనితో గాయాలపాలైన శ్రీనును చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# నిరుద్యోగులకు భరోసా కల్పించిన బడ్జెట్

### టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు



హైదరాబాద్,ఫిబ్రవరి10 : బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు కేటాయిఒచినట్టు మంత్రి తెలిపారు. యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చు కుంటాం. వారికి ఆసరాగా ఉంటాం ఆదుకుంటాం. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుంది. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తాం. గ్రూప్ –1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నాం. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ గ్రూప్ –1 ఉద్యోగాలను ఇవ్వలేదని అన్నారు. శాసనసభలో ఓటాన్ అకౌంట్ బ్జడెట్‌ను ప్రవేశొఎట్టారు. మొత్తం రూ.2,75,891కోట్లతో బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు.

# నియోజకవర్గానికి రూ. 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు

### బడ్జెట్‌లో రూ. 7,740 కోట్లు కేటాయింపు



హైదరాబాద్,ఫిబ్రవరి10 : ప్రతీ నియో జకవర్గానికి రూ. 3 వేల 500 ఇంది రమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో ప్రకటించారు. గత సర్కార్ పేదలకు డబుల్ బెడ్ రూంలని మోసం చేసిం దని.. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీ ల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టామని తెలిపారు. ఇళ్లు లేని వారికి ఇండ్లు, స్థలం ఉంటే.. నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం చేస్తామని.. ఆ నిధులను కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఇవ్వబోతున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3వేల500 ఇండ్ల చొప్పున ఇస్తామని.. ఈ బడ్జెట్‌లో రూ. 7,740 కోట్లు కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖకు రూ. 2543 కోట్లు కేటాయించామన్నారాయన. పంచాయతీరాజ్ శాఖకు రూ. 40, 080 కోట్లు కేటాయించామని వివరించారు. ఉపాధి కల్పన జోన్ గా మూసీ పరివాహక ప్రాంతం ఉందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కోసం రూ. 500 కోట్లు.. యూనివర్సిటీల్లో సదుపాయాల కోసం రూ. 500 కోట్లు కేటాయిస్తామన్నారు.

# ధరణి ప ఓర్టల్ అధ్యయనం కోసం కమిటీ వేశాం

### బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి10 : గత ప్రభుత్వం తీసుకువచ్చిన 'ధరణి'పై బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. ధరణి కొందరికి భరణం.. మరికొందరికి ఆభరణం.. చాలా మందికి భారమన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు సత్వర చర్యలు చేపడతామని.. ధరణి పోర్టల్ సమస్యల అధ్యయనానికి కమిటీ వేశామని గుర్తుచేశారు. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఓఆర్ఆర్ లోపల అర్బన్ జోన్‌గా, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య పెరి అర్బన్ జోన్, ఆర్ఆర్ఆర్ అవతలి ప్రాంతాన్ని గ్రామీణ జోన్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. మిషన్ భగీరథ కోసం రూ.35,752 కోట్లు ఖర్చు చేసినట్లు గత ప్రభుత్వం చెప్పిందని.. వేల కోట్లు ఖర్చు చేసినా నేటికీ సురక్షిత నీరు లేని గ్రామాలెన్నో ఉన్నాయన్నారు. ఈ పథకం లోపాల దిద్దుబాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. 'గ్రామీణాభివృద్ధిలో పదేళ్లలో చోటుచేసుకున్న తప్పులను సరిదిద్దుతాం. స్థానిక సంస్థలకు హక్కులను తిరిగి అందిస్తాం. త్వరలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై కార్యాచరణ ప్రకటిస్తాం. గత ప్రభుత్వ 'రైతుబంధు'తో అనర్హులే ఎక్కువగా లాభం పొందారు. వీటి నిబంధనలను పునఃసమీక్ష చేస్తాం. అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రతి మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు.'నీటి పారుదల రంగంలో తప్పిదాలు ప్రగతికి అవరోధాలుగా మారాయి. నిపుణుల సలహాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంట్రాక్టుల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం.. శాపంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణకు కార్యాచరణ ప్రకటించాం అని భట్టి అన్నారు.

# అందమైన హారంలా మూసీ

### అభివృద్ధికి వేయికోట్లు ప్రతిపాదనలు

హైదరాబాద్,ఫిబ్రవరి10 :ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ఎ÷–లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్ హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడుతుందనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు.

# బడ్జెట్‌ను ఆమోదించిన కేబినేట్

హైదరాబాద్,ఫిబ్రవరి10 : తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, మూడు నెలల కోసం రూపొందించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించి దాన్ని ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు ఉభయ సభల్లో ప్రవేశ దీనిని పెట్టారు. శాసన సభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు.ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రధానంగా దృష్టి పెట్టి కేటాయింపులు జరిపారు. అయితే ఇది తాత్కాలిక బడ్జెట్ అని ఇందులో పూర్తి స్థాయి కేటాయింపులు ఉండబోవని భట్టి అన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ జూన్ లో ప్రవేశ పెట్టనున్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క... బడ్జెట్లో అన్ని అంశాలు ఉంటాయన్నారు. ఎన్నికల టైంలో పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఆస్తులు.. అప్పులతో పాటు .. కేంద్రం నుంచి వచ్చే ఆదాయంపై కూడా సభలో స్పందిస్తానన్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్

### ఉచిత విద్యుత్ పథకానికి రూ.2 వేల 418కోట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి10 : రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి కట్టుబడి ఉన్నామని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టీ విక్రమార్క చెప్పారు. శనివారం అసెంబ్లీలో భట్టీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ మామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని.. త్వరలోనే మరో రెండు గ్యారంటీలను కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ నెలలోనే గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అందిస్తామని చెప్పారాయన. ఇందుకోసం విధివిధానాలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకానికి బ్జడెట్ రూ.2 వేల 418కోట్లు కేటాయించామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వకున్నా.. ఇచ్చినట్లు ప్రచారం చేసిందని విమర్శించారు. విద్యుత్ డిస్కంలకు నిధులు చెల్లించక పోవడంతో.. అవి అప్పుల్లో కూరుకుపోయాయని చెప్పారు. రాష్ట్రంలో ట్రాన్స్ కో, డిస్కమ్ లకు ఈ బ్జడెట్ లో రూ.16 వేల 825 కోట్లు కేటాయించడం జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు.

# రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్


(మొదటిపేజీ తరువాయి)



చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ మాఫీ పథకాన్ని అమలు చేస్తామని.. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని.. దీనికి సంబంధించి విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుబంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామన్నారు. అలాగే, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆధారంగా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయబోతు న్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని కౌలు రైతులకూ వర్తింప చేసేందుకు మార్గ దర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. నాసిరకం విత్తనాలు అరికట్టేలా, నాణ్యమైన విత్తన ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపట్ట నున్నట్లు వివరించారు. త్వరలోనే ఓ నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వర కూ విద్యుత్ ఉచితంగా అందించబోతున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నా మని, ఈపథకం అమలుకు బడ్జెట్‌లో రూ.2, 418 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని ట్రాన్స్ కో, డిస్కమ్ లకు రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలు ఇలావున్నాయి. 'ప్రజావాణి'లో రెండు నెలల్లో వచ్చిన దరఖాస్తులు 43,054 కాగా, ఇళ్ల కోసం వచ్చినవి 14,951అని చెప్పారు. దరఖా స్తుల పరిశీలన కోసం కలెక్టర్లు, శాఖాధిపతులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని, మహాలక్ష్మి పథకం కోసం ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం అన్నారు. ఆరో గ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తాం అన్నారు. గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, త్వరలో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అన్నారు. వోస్ పర్యటన ద్వారా రాష్ట్టానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి 2 లెదర్ పార్కులు, రాష్ట్రం నలు మూలలా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం అన్నారు. డ్రై పోర్టులను అందు బాటులోకి తెచ్చేందుకు బృహత్ ప్రణాళిక అమలు చేస్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృత్రిమ మేధ ఉపయోగిస్తాం. ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధికి నూతన పాలసీ తీసుకుని వస్తాం. రాష్ట్ర నలుమూలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఐటీ విస్తరణకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. దేశంలోనే అత్యంత పటిష్ఠమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. బడ్జెట్ కేటాయింపులు ఇలా.. ఉన్నాయి. ఆరుగ్యారంటీలకు రూ.53,196 కోట్లు,వ్యవసా యాని కి రూ.19.746 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు, పుర పాలక శాఖకు రూ.11, 692 కోట్లు,విద్యా రంగానికి రూ.21, 389 కోట్లు,మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు,వైద్య రంగా నికి రూ.11,500 కోట్లు,ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు,గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు,ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు,ఎస్సీ సంక్షేమానికి రూ.21 874 కోట్లు ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు,మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు,బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు,విద్యా రంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు,యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు వైద్య రంగానికి రూ.11 500 కోట్లు,విద్యుత్ – గృహ జ్యోతికి రూ.2418 కోట్లు, విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు,నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయిం చారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును గద్దర్ అవార్ పేరుతో చిత్ర, టీవీ కళాకా రులకు అందచేయనున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఇదే తాము ఇచ్చే నివేళి అన్నారు. గద్దర్ను గౌరవించడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా కవులు, ప్రజా గాయకులను గౌరవించడమే అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు భట్టి. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరాట కంగా అందించ్ అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లు సంవత్సరా లుగా రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగం ఎక్కువైందజి. ఎం తో మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంసం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యచరణకు నిదర్శనం అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాట ఉత్పన్న కాకూడదన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతున్నామన్నారు. ఈ నెల4వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంల హుక్కా బార్లను కూడా నిషేదించామన్నారు. ఎంతో కాలంగాణ పెండింగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికి వంద ఎకరాల స్థలాన్ని కేటాయమైంది. న్యాయవ్యవస్థ పటిష్ఠతకు మేం తీసుకుంటున్న చర్యతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూసతుడటంతో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశ పెట్టడం అయిష్టంగా ఉందన్నారు. కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచి మా ప్రభుత్వానికి నిధులు ఎలా సమకూర్చుకువాలనే విషయంపై స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులు సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పూర్థి స్థాయి బడ్జెట్ లో వివిధ రంగావారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధుల్లో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు. అందువల్లే కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టినప్పుడే రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రవేశ పెడతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివద్ధి చేయడమే లక్ష్మని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించిన విధంగా ఆరు గ్యారంటీలను తూజా తప్పకుండా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీనులను అభివృద్ధి చేస్తామన్నారు.

# కెసిఆర్ వస్తున్నారంటూ హడావిడి

### చివరకు రావడం లేదని తేల్చేసిన నేతలు




హైదరాబాద్,ఫిబ్రవరి10 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. విపక్ష నాయకుని హోదాలో తొలిసారిగా శనివారం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారని బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ బడ్జెట్ ప్రసంగానికి కూడా ఆయన దూరంగా ఉన్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాత అసెంబ్లీ, శాసన మండలి వాయిదా పడ్డాయి. సోమవారం కీలకమైన నీటి ప్రాజెక్టుల అంశంపై చర్చ జరగనుంది. ఆ రోజున కేసీఆర్ సభకు హాజరవుతారా లేదా అన్నది స్పష్టత లేదు. పదమూడో తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగసభ ఏర్పాటు చేసింది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని బీఆర్ఎస్ రాష్ట్రంపై పోరాటం ప్రారంభించింది. రేవంత్ రెడ్డి తాము ఎలాంటి ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించలేదని..బీఆర్ఎస్ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారని చెబుతోంది. బీఆర్ఎస్ రాజకీయ. పోరాటానికి కౌంటర్ గా.. మేడిగడ్డ వద్దకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకెళ్లి .. ప్రాజెక్టులో అవినీతి, బ్యారేజీ కుంగిపోవడం వంటి అంశాలను వివరించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడంతో సీఎం రేవంత్ తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి బీఏసీ సమావేశానికీ వెళ్లలేదు. తొలి రోజు గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవడం అసెంబ్లీని అవమానించడమేనన్న విమర్శలను కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశానికి వెళ్లిన కేసీఆర్ అసెంబ్లీ సమావేశానికి ఎందుకు రాలేదని అధికార పక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ మీటింగ్ కు వెళ్లినప్పుడు సహకరించిన ఆరోగ్యం అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడానికి సహకరించదా..? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. నిజానికి బీఏసీ సమావేశానికి కేసీఆర్, కడియం శ్రీహరి హాజరవుతారని ఆ పార్టీ నేతలు పేర్లు ఇచ్చారు. దీంతో ఆయన హాజరవుతారని అనుకున్నారు. కానీ సమావేశానికి మాత్రం ఆయన స్థానంలో హరీశ్ రావు వెళ్లారు. నిబంధనల ప్రకారం ముందు పేర్లిచ్చిన వారే రావాలని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమివ్వగానే ఆయన వెనుదిరిగారు. కావాలనే కేసీఆర్ బదులు హరీశ్ ను పంపారని విమర్శలు వచ్చాయి. మరోవైపు ప్రతిపక్ష నేతకు అసెంబ్లీలో కేటాయిం చిన చాంబర్ పై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో సభకు హాజరై ఆదర్శంగా నిలవాల్సింది పోయి ఇష్టారీతిలో వ్యవహరించడం సరికాదని అధికార పక్ష నేతలు ఆయన తీరును తప్పు పడుతున్నారు. అయితే కేసీఆర్ సరైన సమయంలో సభకు వస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే అంశంపై చర్చ పెడితే కేసీఆర్ వచ్చి బీఆర్ఎస్ తరపున ప్రభుత్వ తీరును ఎండగడతారని చెబుతున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ ప్రసంగానికి హాజరవుతారని అనుకున్నా రాలేదు. పదమూడో తేదీన సభ ఉన్నందున ఎలాగూ హాజరు కారు.. మరి సోమవారం హాజరవుతారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# కూలిన షోరూమ్ బిల్డింగ్ పైకప్ప

### 8 కొత్త హోండా బైకులు ధ్వంసం

హైదరాబాద్,ఫిబ్రవరి10 : రంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బిల్డింగ్ పైకప్పు ఊడి హోండా షోరూంలో పడ్డాయి. సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగుతీశారు. అక్కడే ఉన్న కొత్త బైకులు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గణెళిష్ కాంప్లెక్స్ భవనం నిర్మించి దాదాపు 40 ఏళ్ల అయ్యింది. బిల్డింగ్ పాత పడటంతో సరైన మరమత్తులు లేక శిథిలావస్థకు చేరింది. బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హోండా షోరూంలో ఒక్కసారిగా పైకప్పులు ఊడిపడ్డాయి. ఫోరూంలోని 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులకు ఇన్ ఫాం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

# మొదలైన బండియాత్ర

### కొండగట్టులో పూజలు

కరీంనగర్,ఫిబ్రవరి10 : రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయన శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో అర్చనలు పూర్తయ్యాక మెడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభించనున్నారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గ్రామాలకు గత బీఆర్ఎస్ సర్కార్ నయా పైసా ఇవ్వలేదని, కేంద్రం ఇచ్చిన నిధుల ద్వారే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దిన సర్పంచిలను బీఆర్ఎస్ రోడ్డున పడేసిందని విమర్శించారు.

# బుడ్డరఖాన్‌లో రేవంత్ మాటలు

### బడ్జెట్ నిరాశ కల్పించిందన్న కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి10 : తెలంగాణ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్ లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

# రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక

### అయోధ్యపై చర్చలో అమిత్ షా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమంత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు. ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవిం చాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు.కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రామమందిర ఉద్యమం లేకుండా ఈ దేశంలో ఏ ఒక్కరూ చరిత్రను చదవలేరు. 1528 నుంచి ప్రతి తరం ఏదో ఒక రూపంలో ఈ ఉద్యమాన్ని చూసింది.

# పుణ్యక్షేత్రాల అభివృద్ధికి చర్యలు: భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి10 : పవిత్ర పుణ్యక్షేత్రాలైన వేములవాడ, బాసర , భద్రాచలం, జమాలా పురం( చిన్న తిరుపతి), ధర్మపురిలను అను సంధానం చేస్తూ టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ దేవస్థానాలను మరింత ఆకర్షణీయంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన వేలాది ఎకరాల అన్యాక్రాంత భూములను గుర్తించి వాటిని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనుల అతిపెద్ద జాతరైన మేడారం జాతరను ఘనంగా నిర్వహించబోతున్నామని.. సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. భక్తులు వీలుగా బంగారం మొక్కలు చెల్లించుకునేందుకు వీలుగా ఆన్ లైన్ పోర్టల్ కూడా ప్రారంభించామన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది.

# శ్రీశైలానికి ఏసి బస్సులు ప్రారంభించిన సిఎం

## మరో 3125 కొత్త బస్సులకు ఆర్టీసీ ప్లాన్

హైదరాబాద్,ఫిబ్రవరి10 : మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా టీఎస్ఆర్టీసీ తెలంగాణ ప్రభుత్వం కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ ఏడాది జూన్ నాటికి 1325 బస్సులను దశలవారీగా వాడకంలోకి తీసుకొచ్చేందుకు సిద్దమైంది. 712 పల్లె వెలుగు, 400 ఎక్స్ ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి/రాజధాని బస్సులున్నాయి. అందులోవాటిలో ఇప్పటికే కొన్ని బస్సులను వాడకంలోకి తెచ్చిన సంస్థ.. తాజాగా మరో 100 బస్సులను ప్రారంభించబోతుంది. కొత్తగా అందుబాటులోకి వస్తోన్న 100 బస్సుల్లో.. 90 ఎక్స్ ప్రెస్ బస్సులున్నాయి. ఇవి మహాలక్ష్మి-ఉచిత బస్సు ప్రయాణ స్కీంకు ఉపయోగపడనున్నాయి. అలాగే, శ్రీశైలం ఘాట్ రోడ్డుకు అనుగుణంగా నడిచే 10 ఏసీ రాజధాని బస్సులను తొలిసారిగా సంస్థ ప్రవేశపెడుతోంది. 11 మీటర్ల పొడువుగల ఈ ఏసీ బస్సుల్లో.. 36 సీట్ల సామర్థ్యం ఉంటుంది. శ్రీశైలానికి వెళ్లే భక్తులు సంస్థ అధికారిక వెబ్ సైట్ ద్వారా సీట్లను ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు భరోసా ఇవ్వని బడ్జెట్

## రుణమాఫీకి బడ్జెట్‌లో మొండిచేయి

## బడ్జెట్‌పై హరీష్ రావు పెదవి విరుపు



హైదరాబాద్,ఫిబ్రవరి10 : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. ? చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్దాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు.బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు.

# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

సంస్కరణలు, పనితీరు కారణంగా జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్మ్‌లో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూలనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది' అని మోదీ తెలిపారు. బీజేపీ పాలనలో అద్భుత ప్రగతి, దేశ ప్రజల ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు ప్రధాని మోదీ.ఐదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో దేశంలో ఉత్పాదకత భారీగా పెరిగిందని చెప్పారు. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాను ప్రజలకిచ్చి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారని ప్రధాని మోదీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా దేశంలో అభివృద్ధి ఆగలేదని ప్రధాని మోదీ అన్నారు.

# సిఎం మేడిగడ్డ ఆఫర్ తిరిస్కరించిన బిజెపి

## వారితో కలసి వెళ్లేది లేదన్న ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి10 : మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి మంత్రుల బృందంతో కలిసి వెళ్తున్నామని ప్రతిపక్షాలు కూడా తమతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో సూచించారు. అయితే ఈ విషయంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మేడిగడ్డ వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, ప్రస్తుత సీఎం మధ్య.. పంపకాల విషయంలో తేడాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ నుంచి రావాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ కోసమే సీఎం రేవంత్ మేడిగడ్డ నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయం మెదలు పెట్టాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తోందన్నారు.

# ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

- త్వరలోనే నిర్ణయం ఉంటుంది
- కూటమిలో ఎక్కువ మంది ఉండాలనుకుంటున్నాం: అమిత్ షా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. పొత్తులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో త్వరలోనే ఎన్డీఏలోకి కొత్తమిత్రులు వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలకే ఫ్యామిలీ ప్లానింగ్ కానీ రాజకీయాల్లో కూటమిలో ఎంత మంది సభ్యులుంటే అంత బలమని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమిలోని మిత్రులను తామెప్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. ఎన్డీఏ కూటమిలో నుంచి టీడీపీ, అకాలీదళ్, శివసేన పార్టీలు గతంలో బయటకు వచ్చేశాయి. 2014 ఏపీ శాసనసభ ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ వారికి మద్దతు ప్రకటించింది. 2019 లో ఏపీ శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీచేశాయి. ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. ఏపీలో జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తుపై రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల మధ్య పొత్తు పొడుస్తుందా.. 2014లో మాదిరిగానే మూడుపార్టీలు జతకడతాయా.. అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లి వచ్చారు. ఢిల్లీలో అమిత్ షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు. అయితే చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీతో పాటుగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. దీంతో ఏపీ పొలిటిక్స్ కాస్తా ఓవర్ టు ఢిల్లీగా మారిపోయింది. అయితే ఇలాంటి సమయంలోనే పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. ఢిల్లీ నుంచి ఏం కబురు వస్తుంది? తమతో పొత్తుకు కమలనాథులు ఒప్పుకుంటారా? లేక తిరస్కరిస్తారా అన్న డోలాయమానంలో చంద్రబాబు కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ లోగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్ట్రాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు. దక్షిణాదిన మాత్రం నమ్మదగ్గ, విశ్వసనీయమైన మిత్రుల కోసం చూస్తోంది.

# లోక్‌సభ ఎన్నికలకు ముందే సిఎం అమలు

- లోక్‌సభ ఎన్నికలకు ముందే సిఎం అమలు
- ఇది ఎవరి హక్కులను హరించేది కాదు
- కేవలం బాధితులకు అండగా నిలచే చట్టం మాత్రమే
- ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారు
- ఈ సారి 370 సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం
- గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని..ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఏ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారత దేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు. పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు.

ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరి పౌరసత్వం హరించేది లేదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే అమల్లోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని విభజించినప్పుడు.. మన పొరుగు దేశాల్లో కొందరు క్రైస్తవ మైనారిటీలు మిగిలిపోయారన్నారు. వాళ్లు ఆ దేశాల్లో దౌర్జన్యాలను ఎదుర్కొన్నప్పుడు.. భారత్‌లోకి వాళ్లను ఆహ్వానిస్తామని, పౌరసత్వం కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ.. ఇప్పుడు వాళ్లు వెనకడుగు వేస్తున్నారని, దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు.

# మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ

కొట్టారు. తెలంగాణ భాషనే మాట్లాడుతున్నానన్నారు. అబద్దాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్ట దలచుకోలేదు..వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ పెట్టాం. అబద్దాలు చెపితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్దాలు చెప్పాలన్నారు. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కమిషన్ల కోసం టెండర్లు పిలిస్తే గత ప్రభుత్వం లాగే అవుతుందన్నారు. రుణమాఫీచేస్తామని.. స్పష్టం చేశారు. అభివృద్దిలో ఏ పార్టీ ఎమ్మెల్యేలను అయినా కలుపుకుని పోతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇరిగేషన్ పై సభలో శ్వేతా పత్రం ఇరిగేషన్ మంత్రి విడుదల చేస్తారని ప్రకటించారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ జరిపిస్తాం. విజిలెన్స్ విచారణ జరిపాం. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయన్నారు. మేడిగడ్డకు వెళ్దామని సభ్యులందరినీ ఆహ్వానించామని.. 13న బీఆర్ఎస్ వాళ్ళకి మీటింగ్ ఉంటే ఒకరోజు ముందు వెనక వెళదాం అన్నా మేం రెడీ అని ప్రకటించారు. పదేండ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదు. వాస్తవాలకి అనుగుణంగా బ్జడెట్ ప్రిపేర్ చేసినందుకు భట్టి కి అభినందనలు తెలిపారు. ఇరవై మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరుతారని జగ్గారెడ్డి చే సినవ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. బిఆరెస్ ఎమ్మెల్యే ల చేరిక పై జగ్గారెడ్డి మాకు చెప్పలేదన్నారు. చెబితే అధిష్టానం తో మాట్లాడుతామన్నారు. ఎవరైనా సీఎంను కలవవచ్చొచ్చని.. వారిపై వాళ్ల పార్టీలో అనుమానం ఉంటే తాను ఏమీ చేయలేనన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి వరుసగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెలికి తీయడంపై ఆయన ఫోకస్ పెట్టారు. ఇప్పటికే.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తేల్చేందుకు జ్యూడీషియల్, విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మరో బాంబ్ పేల్చారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలలో అవినీతి జరిగిందన్నారు. వీటిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీపై విజిలెన్స్ విచారణ జరిపించారు. జ్యూడీషియల్ విచారణ చేపడుతున్నారు. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు సీఎం. మేడిగడ్డకు వెళ్దామని ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానిచానని చెప్పిన సీఎం.. 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

# రామమందిర నిర్మాణం పతి ఒక్కరి ఆకాంక్ష

మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు. ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవిం చాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు.కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రామమందిర ఉద్యమం లేకుండా ఈ దేశంలో ఏ ఒక్కరూ చరిత్రను చదవలేరు. 1528 నుంచి ప్రతి తరం ఏదో ఒక రూపంలో ఈ ఉద్యమాన్ని చూసింది. ఐదు శతాబ్దాల పాటు జరిగిన ఈ సుదీర్ఘ పోరాటానికి తెర పడింది. అయోధ్య భూవివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లౌకికవాదాన్ని చాటిచెప్పింది. దేశం కలలుగన్న అయోధ్య ఆలయం మోదీ ప్రభుత్వ హయాంలో సాకారమైంది. అని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ.. నవ భారత ప్రయాణానికి నాంది. శ్రీరాముడి లేని భారతాన్ని ఊహించుకునేవారికి మన దేశం గురించి పూర్తిగా తెలియదు. కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ వారు ఇంకా వలసవాద రోజుల్లోనే ఉన్నారు. చరిత్ర గురించి తెలుసుకోని వారికి ఎలాంటి గుర్తింపు ఉండదని అమిత్ షా అన్నారు. అయోధ్యలో నిర్మించిన ఎయిర్‌పోర్టుకు శ్రీరాముడి పేరు పెట్టాలని చాలా ప్రతిపాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. కానీ, ప్రధాని మాత్రం మహర్షి వాల్మీకి పేరును సూచించారని, సమాజంలో అన్నివర్గాల వారికి సముచిత స్థానం కల్పించేందుకు ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తారని చెప్పారు.

# ప్రభుత్వ హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీదే

- తెలంగాణ ఉద్యమంలో కార్మికులదే రీలక పాత్ర
- కొత్తగా వంద బస్సులను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి10 : ప్రభుత్వ హామీని తొలిసారి అమలు చేసింది ఆర్టీసీ కార్మికులేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టీఎస్ ఆర్టీసీ కొత్తగా అందుబాటులోకి తెచ్చిన 100 ఆర్టీసీ బస్సులను శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సీఎం ప్రారంభించారు. ఎన్టీఆర్ మార్గ్ లో 100 కొత్త బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. 'కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్త బస్సులు ప్రారంభించుకుం టున్నాం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులది కీలక పాత్ర అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఆశించారు.. కానీ, అలా జరగలేదు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేసిన ఆందోళనలో 36 మం ది చనిపోయారు. సమ్మెకు దిగారని ఆర్టీసీ కార్మిక సంఘాలను నాటి సీఎం రద్దు చేశారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. గత ప్రభుత్వం రూ.2.97లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. కానీ, మేం వాస్తవ లెక్కలతో బడ్జెట్ రూపొందించాం. గతేడాది కంటే రూ.15వేలకోట్లు తక్కువతో బడ్జెట్ ప్రవేశపెట్టాం'అని సీఎం తెలిపారు. కార్యక్ర మంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా తెలంగాణ ఉద్య మంలో ఆర్టీసీ పాత్ర ఎవరు మర్చిపోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని ఆర్టీసీ కార్మికులు ముందుండి నడిపించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడితే సమస్యలు పరిష్కరిస్తారని ఆర్టీసీ కార్మికులు అనుకున్నారు కానీ పరిష్కారం కాలేదు. గత ప్రభుత్వం మి మ్మల్ని విస్మరించింది. ఎంతో మంది ఆర్టీసి కార్మికులు ప్రాణ త్యాగం చేశారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి మీ కృషి ఏంతో ఉంది. మహాలక్ష్మి స్కీమ్‌ను మేనిఫెస్టోలో పెట్టాం. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ పథకం అమలుచేశాం. 15కోట్ల27 లక్షల మంది మహిళలుఆర్టీసిలో ఉచితంగా ప్రయాణం చేశారని అన్నారు.

# టీఎస్ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

## మార్చి 6 నుంచి దరఖాస్తులు

హైదరాబాద్,ఫిబ్రవరి10 : రాష్ట్రంలోని బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మార్చి 4వ తేదీన టీఎస్ ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ మృణాళిని వెల్లడించారు.మార్చి 6వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఆలస్య రుసుంతో మే 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 23న కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు విడతల్లో రాతపరీక్ష నిర్వహించనున్నారు.

# భారతరత్నాలతో పెరిగిన బిజెపి గౌరవం !

ఈయేడు భారతరత్నలు ప్రకటించిన ఐదుగురూ విభిన్న పద్దతుల్లో దేశానికి ఎనలేని సేవలు అందించిన వారే. వారిని గుర్తించకున్నా..వారి గౌరవానికి ఎక్కడా లోటు లేదు. అయితే భారతరత్నలు ఇచ్చి గౌరవించుకోవడం ద్వారా వారి సేవలను మననం చేసుకునే అవకాశం వచ్చింది. ఇది ఓ రకంగా మోడీ దూరదృష్టి కి నిదర్శనంగా చూడాలి. పివి నరసింహారావు ప్రధానిగా దేశ గమనాన్ని గతిని మార్చారు. ఇవాళ మనం ఆర్థిక సంస్కరణలతో ప్రపంచం ముందు తల ఎత్తుకుని తిరుగుతున్నామంటే ..అందుకు పివి దక్షతే కారణం. కానీ ఆయనను గుర్తించడంలో సోనియా నయకత్వం అంగీకరించలేదు. పదేళ్లపాటు యూపిఎ పాలన ఉన్నా..పివిని ఏనాడూ స్మరించలేదు. పివిని బతికి ఉండగానే అవమానించిన ఘనత సోనియా నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీది. ఆయన మరణిస్తే అవమానకరంగా వ్యవహరించిన దుర్మార్గాన్ని ప్రజలు అప్పుడే మరచిపోలేదు. ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పివి చనిపోతే ఎంత దారుణంగా వ్యవహరించి, ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి కూడా తీసుకుని రాకుండా చేశారు. హైదరాబాద్‌కు తిప్పిపంపారు. ఇంతటి ఘోరాన్ని చేసిన కాంగ్రెస్ ఆ తరవాత అంతకుమించిన ఫలితాలన్ని అనుభవించింది. పుట్టగతులు లేకుండా పోయింది. ఈ సందర్భంలో ఆలస్యంగా అయినా పివిని గౌరవించిన ఘనత బిజెపికి, ప్రధాని మోడీకి దక్కుతుంది. ఆయన సేవలను స్మరించుకునే అవకాశాన్ని ప్రజలకు ఇచ్చింది. అయితే పివికి భారతరత్న ఇవ్వడం వెనక బిజెపి రాజకీయం ఉందని కొందరు చెప్పవచ్చు. అయినా పివిని గౌరవించడం అంటే భారతదేశాన్ని గౌరవించుకోవడం అన్నది వారు గుర్తించాలి. పివి చేసిన సేవలకు ఎంతటి ఉత్తమ పురస్కారం ఇచ్చినా తక్కువే. అయితే కొందరు చెబుతున్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలపడేందుకు బిజెపి చేస్తున్న యత్నాలు ఫలిస్తాయా అన్నది రేపటి ఎన్నికల ఫలితాలను బట్టి తేలనుంది. ఇండియా టుడే సర్వే ప్రకారం తెలంగాణలో బిజెపికి నాలుగు సీట్లలో 3 వస్తాయని పేర్కొంది. ఇక ఎపిలో టిడిపి బలం పుంజుకుంటుందని సర్వే తేల్చింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టిడిపికి 17 ఎంపి సీట్లు వస్తాయని తెలిపింది. అలాగే బిజెపి మరోమారు కేంద్రంలో అధికారంలోకి వస్తుందని కూడా తెలిపింది. ఇదంతా కూడా పివికి భారతరత్న ఇవ్వడానికి ముందే జరిగిన సర్వే. అయితే కాంగ్రెస్ మరింతగా బలహీన పడడం, ఇండియా కూటమి లుకలుకలతో ఒక్కొక్కరే జారుకోవడంతో కాంగ్రెస్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన భారతరత్న పురస్కారాలు బిజెపికి మేలు చేస్తాయనడంలో సందేహం లేదు. పివి లాంటి వారిని భారతరత్నతో గౌరవించిన వారికి మేలు జరిగితే తప్పులేదు. అయోధ్య రామాలయ నిర్మాణం, భారతరత్నలు బిజెపి పట్ల సానుకూలత పెంచే అవకాశం ఉంది. ఏదైనా బిజెపి మాత్రమే చేయగలదన్న భావన ప్రజల్లో ఇప్పుడు బలంగా ఉంది. ప్రధానంగా పివికి భారతరత్న ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఆనందాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పివికి ఇచ్చిన గౌరవంతో ప్రజల్లో బిజెపి పట్ల సానుకూ లత వ్యక్తం అవుతోంది. అలాగే స్వామినాథన్‌కు భారతరత్న కూడా మేధావుల్లో అద్భుత స్పందన వస్తోంది.రామాలయం తరవాత తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో బిజెపి పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించే లా చేస్తున్నాయి. అద్వానీకి భారతరత్న కూడా చాలామందిలో ఆనందం వ్యక్తం అయ్యింది. చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడంతో జాట్లలో కూడా ఆదరణభావం పెరిగింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఏలుబడిలోనే కొంత గౌరవం పెరిగిందని చెప్పాలి. భారతరత్న పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం 1954లో నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు దక్కింది. ఆ

తరువాత, జాతీయోద్యమ కాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపినాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. తదితరులకు భారతరత్నలు అందాయి. నరేంద్రమోదీ తొలి పాలనలో వాజపేయి, మదన్‌మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమ కాలపు ఉన్నతాశయాలు కలిగిన వ్యక్తి. ప్రణబ్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగిన వారే. తాజాగా కర్పూరీ ఠాకూర్‌లను కూడా బీజేపీ భారతరత్నలతో సత్కరించింది.ఇక లాల్ కృష్ణ ఆద్వానీకి కూడా మొన్ననే భారతరత్నను ప్రకటించారు. రామాలయ ఉద్యమంలో ఆద్వానీ ముఖ్యపాత్ర వహించారు. మోదీ లేకపోతే రామాలయం సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయాన్ని ఎవరూ కాదనలేరు. నిరాడంబరత, నిజాయితీ, సిద్దాంతనిబద్ధత కలిగిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో కూడా ఔచిత్యం ఉంది.

దేశ సమాజంలో, ప్రజాజీవితంలో గుర్తింపు పొందినా రత్నాలు రానివారు ఎందరో. అందులో కొందరికైనా గుర్తింపు దక్కిందంటే అది బిజెపి చలవే. తమ జీవితాచరణ ద్వారా జనజీవితాన్ని, చైతన్యాన్ని మెరుగు పరచడానికి, మొత్తంగా సమాజగమనాన్ని ముందుకు నడపడానికి తోడ్పడినవారు ఎందరో ఉన్నారు. సమష్టి, సహకార జీవితాన్ని, శాంతి సామరస్యాలను, ఉదాత్తమైన విలువలను స్ఫురింపజేసేవారు స్ఫూర్తిదాతలు. అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, వ్యక్తిత్వంలో,చిత్తశుద్ధిలో అందరికీ ఆమోదయోగ్యులుగా ఉండేవారు జాతి ఇచ్చే ఉన్నత గౌరవానికి అర్హులు. గౌరవప్రతిష్ఠలకు సంబంధించి భారతరత్నాలను చూసినప్పుడు దేశం గౌరవం పెరుగుతుంది. కొందరికి అప్పనంగా భారతరత్నలు ప్రకటించారు. వారి పేర్లు ప్రకటించి వారిని తక్కువ చేసుకోవడం సరికాదు. కానీ తాజాగా ప్రకటించిన ఐదుగురు భారత రత్నాల్లో నిజమైన రాత్నాలని చెప్పకతప్పదు.

# కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్

- హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు
- నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ



సూర్యాపేట,ఫిబ్రవరి10 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని.. ఆరు గ్యారంటీలను అకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుంచి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసీఆర్ చెప్పారన్నారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్‌ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును భుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్‌లో తీసుకురాలేదన్నారు. రైతుబంధు రూ.15వేలు చేస్తామని, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల్లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారిపై ప్రేమతో పెట్టలేదని.. వారి పర్సులు కొట్టేయడం కోసమేనన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు నిజమయ్యాయన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఏ పథకమైన బ్జడెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగాబడ్జెట్ ఉందన్నారు. దళితులు, గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన




ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వారా పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహజ్యోతి పథకానికి కేటాయించిన బ్జడెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా.. మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్న జగదీశ్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ‘‘ఒష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్‌ఎంబీలో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారన్నారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీశ్ రెడ్డి.. నల్లగొండ సభ పెడితే ఎందుకు భయపడుతున్నారో.. భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరానికి పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయితీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరికి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణకు తొందరపెట్టి తప్పించుకుని బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంను ఆశ్రయించామన్నారు.

# తీరుమారని బిఆర్‌ఎస్ నేతలు

- కృష్ణాజలాలపై అబద్దాలతో వంచన
- గతమంతా బంగారు తెలంగాణతో మోసం



హైదరాబాద్,ఫిబ్రవరి10 : అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం ద్వారా బిఆర్‌ఎస్ తన అహంభావాన్ని మరోమారు చాటుకుంది. కృష్ణా జలాల విషయంలో ఆ పార్టీ చేసిన వాదన పసలేనిది. గత పదేళ్ల పాలనలో అబద్ధాలు, అర్ధరుసత్యాలతో ప్రజలను మోసం చేశారు. తెలంగాణను దివాళా తీయిం చారు. ఓ నలుగురి కోసం మొత్తం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారు. అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారు. మేడిపండు చందంగా అభివృద్ది డొల్ల అని తేలింది. అయినా బింకం చావలేదు. అహం వీడలేదు. అసెంబ్లీలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలన్న వాదాన్ని పాటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోసపోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటు లో లేకుండా చేశారు. నాటి సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదని శిలాశాసనం రాసారు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూసారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో నాటి తెలంగాణ ప్రభుత్వం నడిచింది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదర గొట్టారు. ప్రధానంగా ధరణిపై వచ్చిన ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఎదురుదాడికి దిగారు. తప్పులు జరిగితే.. ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురుదాడి చేసారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు చెబితే ఒప్పుకోవడం కూడా చేతకావడం లేదు. సరిదిద్దుకుం టామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజాపాలన గత వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. గతంలో ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోలేదు. ఎపిలో నూ గత ఐదేళ్లుగా జగన్ పాలన కూడా అలాగే సాగింది. ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా.. అడ్డుకున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవి విప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన బాధ్యతను ఇప్పుడు షర్మిల చేపట్టారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ది లోపించింది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసుకున్న షర్మిల ఇప్పుడు అన్న అక్రమాలను నిలదీస్తు న్నారు. నిజానికి ఎపిలో రాజన్న రాజ్యం నడవాలి. కానీ అక్కడంతా అరాచక రాజ్యం నడుస్తోంది. రాజధాని అన్నది లేకుండా...మూడు రాజధానులు ఉండాలన్న విపరీత ఆలోచనలు చేస్తున్న పాలకులు ఉన్నారు. రాజధాని లేకుండా రాజ్యం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో షర్మిల ప్రశ్నించడంతో నేతలు ఉక్కిరికిబిక్కిరి అవుతున్నారు. మొత్తంగా తెలంగాణ మాదిరి ఎపిలోనూ మంచి జరగాలని కోరుకుంటున్నారు.

# ఎపిలో అస్పష్ట రాజకీయాలు

- పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి
- వైసిపి పాలనపైనా ప్రజల్లో అసంతృప్తి
- షర్మిల రాకతో వైకాపాకు ఇరకాటం



అమరావతి,ఫిబ్రవరి10 : ఎపిలో అస్పష్ట రాజకీయాలు సాగుతున్నాయి. కులరాజకీయాలకు పావులు కదులుతున్నాయి. పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి ఎత్తులు వేస్తున్నాయి. వైసిపి పాలనపైనా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా కొనసాగింది. ఎపిలో వైకాపా అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్ప మరో కార్యక్రమం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైకాపా పాలన కోసం కుటుంబ సభ్యులంతా పోరాడారు. అక్కడ జరిగిన ప్రచారంలో జయమ్మ, షర్మిల, భారతి కూడా పాల్గొన్నారు. ఎవరికి వారు జగన్‌ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు పాత్ర పోషించారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ గద్దెనెక్కారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సిఎంగా జగన్ తన కుటుంబ సభ్యులను అధికార పరిధికి దూరం పెట్టారు. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వదిలిన బాణంగా బయలుదేరారు. షర్మిల ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఆమె విమర్శలను తట్టుకోలేక పోతున్నారు. షర్మిల రాకతో ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ జవసత్వాలు నింపుకుంది. అందుకే ఎదురుదాడికి దిగుతున్నారు. ఇప్పటికే వైఎస్ అనుయాయులను కూడా దూరంగా పెట్టారు. గతంలో వైఎస్‌కు ఆత్మబంధువుగా కెవిపి రామచంద్రారవు, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారిని ముందునుంచే దూరం పెట్టారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకోలేదనే చెప్పాలి. నిజానికి జగన్ తలచుకుంటే షర్మిలకు,భారతిలకు పదవులు ఇవ్వడం పెద్ద లెక్కకాదు. కానీ అలా చేయలేదు. కెసిఆర్ తన కుటుంబసభ్యులకు, బంధువులు అందరికీ పదవులు కట్టబెట్టి కుటుంబ పాలనకు తెరతీసారు. చంద్రబాబు కూడా లోకేశ్‌ను తీసుకుని వచ్చారు. జగన్ అలా చేయకుండా షర్మిలను దూరం పెట్టబడం వల్ల ఆమె ఇప్పుడు పిసిసి చీఫ్‌గా జగన్ అక్రమాలను నిలదీస్తున్నారు. పదవులే కావాలంటే ఇవ్వడం జగన్‌కు పెద్ద సమస్య కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గతంలోనే అన్నారు. అంటే షర్మిల నాయకత్వం కోరుకుంటున్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తనకు తిరుగులేని విధంగా కొనసాగాలని జగన్ భావిం చారు.అందుకే రాజకీయాల నుంచి, అధికార పరిధి నుంచి తల్లి జయమ్మ ను, చెల్లి షర్మిలను దూరం చేశారని అనుకోవాలి. మరోవైపు కాంగ్రెస్‌ను పునరుత్తేజపర్చడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. వామపక్షాలు అడ్రస్ లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి జగన్ విషయం లోనే అసం తృప్తిగా వున్న కెవిపి కాంగ్రెస్‌లో వుంటూ చురుకైన రాజకీ యా లకు ముం దుకు వచ్చారు. ఉండవల్లి అడపాదడపా తన ఆలోచనలు బట యకు చెబు తున్నారు. దీనికితోడు ఎపిలో కుల రాజకీయాలు నడుస్తు న్నాయి. రాజధాని లేదన్న భావనప్రజల్లో బలంగానేఉంది.టిడిపి దూకుడు ప్రదర్శిస్తోంది. జనసేన మద్దతుతోఅటు టిడిపి, ఇటు బిజెపి పట్టుదలగా ఉన్నాయి.రానున్న ఎన్నికల్లో వీరంతా కలసి పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.బిజెపి కూడా పాదం మోపాలన్న తపనలో ఉంది. మొత్తంగా ఎపిలోరాజకీయాలు ఎవరికి అనుకూలమో..ఎవరికి ప్రతికూలమో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది.

# భారీ బహిరంగ సభ లక్ష్యం

- బిఆర్‌ఎస్ సత్తా చాటేలా జనసమీకరణ
- నల్లగొండ సభ కోసం భారీ కసరత్తు



హైదరాబాద్,ఫిబ్రవరి10 : ఈ ఏడాదంతా ఇక ఎన్నికల కాలమే. అసెంబ్లీ ఎన్నికల్లో భంగపాటుతో బిఆర్‌ఎస్‌గా సభల ద్వారా సత్తా చాటాలని చూస్తోంది. కృష్ణా జలాలలపై తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో ఇప్పుడు నల్లగొండలో భారీ బహిరంగ సభకు సిద్దం అవుతోంది. ఈ క్రమంలో ఈ నెల 13న నల్లగొండ సభ ద్వారా కెసిఆర్ మరో మారు సత్తా చాటాలని చూస్తున్నారు. దీనికోసం భారీగా జనసమీకరణ చేయబోతున్నారు. భారత రాష్ట్రసమితి ఆవిర్భావం తర్వాత.. ఇప్పటి వరకు భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిలు, ఎమ్మెల్యేలతో కెసిఆర్ సమీక్షించి జనసమీకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటి నుంచే జన సమీకరణపై దృష్టి పెట్టారు. కేవలం రెండురోజుల సమయం ఉండడంతో నగర నేతలపై ప్రధానంగా బాధ్యతలను అప్పగించారు. ఈ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లలో ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 10వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు జనసమీకరణలో కీలక భూమిక పోషించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన.. సీనియర్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ఏడాది కావడంతో ఇక కెసిఆర్ ఏ కార్యక్రమాన్ని అయినా భారీగానే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలు బిఆర్‌ఎస్‌కు సవాల్ కానున్నాయి. ఇప్పుడు మళ్లీ జూలు విదిల్చినప్పటికీ ఆయనపై నమ్మకం కుదరడం లేదు. నాలుక మడతేయడం కేసీఆర్‌కు అలవాటే కనుక జాతీయ స్థాయిలో కూడా ఆయన ప్రకటనను ఇతర నాయకులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం అయ్యాక తీసుకుంటున్న చర్యల కారణంగా కాంగ్రెస్ పుంజుకుందన్న అభిప్రాయం వ్యాపించింది. మరోవైపు తెలంగాణలో ఎలాగైనా ఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్న పట్టుదలతో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఉన్నారు. ఉత్తరాదిన తిరుగులేని పరిస్థితి ఉన్నా.. దక్షిణాదిలో వారికి పట్టుచిక్కడం లేదు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో బీజేపీకి ఏ మాత్రం అవకాశం లేదు. ఇక మిగిలింది తెలంగాణనే కనుక ఈ రాష్ట్రంపై వారి దృష్టిపడింది. పరిస్థితులు ప్రతికూలంగా మారితే కేసీఆర్ వెంటనే యూ టర్న్ తీసుకునేందుకు కూడా వెనకాడకపోవచ్చు.

# మాఘమాసం... మంచి తరుణం।

తిరుమల,ఫిబ్రవరి10 : మాఘం...శుభ ముహూర్తాల మాసం. అందుకే అందరూ ఈ మాసం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుం టారు. వివాహం... ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముళ్లు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు. మాఘమాసం విశిష్టత: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల.చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘ మాసంఅయింది. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రథమైనది.హిందువులకు కార్తీక మాసంలో పెట్టే దీపా నికి ఎంత ప్రాముఖ్యతఉందో..మాఘమాసంలో చేసేస్నానానికి కూడా అంతే ప్రాముఖ్యతఉంది.'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువు లకు మాఘమా సాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వ హించే వా రు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవి త్రస్నానం గా భావిస్తారు.మాఘస్నానమహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటో ంది. మృకండుముని మనస్వినిల మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారు డైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.నదీ స్నానం అర్ఘ్యం:మాఘమాసంలోఈస్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవాను డు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచా రం. మాఘస్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు ‘దు:ఖ దారిద్ర్య నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!.

prajamantalau daily pages (11-02-24)_times of varha main (13-2).qxd 2/11/2024 5:24 AM Page 4



# బహుభాషా కోవిదుడు, బ్రాహ్మణ రత్న మౌనముని కరీంనగర్ ముద్దుబిడ్డ

**మాజీ ప్రధాని "కీ.శే. పి.వి. నరసింహారావు భారతరత్న"**



కరీంనగర్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):

బహుభాషా కోవిదుడు, బ్రాహ్మణ రత్న మౌనముని కరీంనగర్ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని కీ"శే" పి.వి. నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అఖిల బ్రాహ్మణ సేవా సంఘం, కరీంనగర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ కస్భా భూమేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షులు నేదునూరి వామన్ రావు, సంఘ సభ్యులు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశానికి పివి గారు వినలేని సేవలు చేయడం జరిగిందని బహు భాషా కోహిదులుగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి ఈనాడు భారతదేశం గొప్ప దేశంగా పేరందుటానికి ఆనాటి కృషి ఈనాటి ఫలితం అనుకొనియాడారు.. ఈ కార్యక్రమంలో ప్రేమ్చందర్రావు జి.వి. రంగారావు పివి సాహిత్య పీఠం అధ్యక్షులు సుభాషిని సంతోష్ కుమార్, దిలీప్ కుమార్, ఎస్. సంపత్ కుమార్, దయాచిత్తుల రాజేశ్వరరావు, బొమ్మన రాధాకృష్ణ రావు, చిట్టెంపల్లి శ్రీనివాసరావు, శశికాంత్, పెండాల శ్రీనివాసరావు, విజయ్ కుమార్, అయాచితుల రామ్మోహన్, రవిశంకర్, పెండ్యాల శ్యామ్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదల పాలిటి ఆపద్బాంధవుడు తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అద్దూరి రమేష్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ కోరిక మేరకు గ్రామంలోని నిరుపేదైన బొంకూరి సురేష్ సంధ్యల కుమార్తె యొక్క నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కొరకు తనవంతుగా 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగెళ్ళపల్లి రమేష్ అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లవేళలా మండలంలోని ప్రతి ఒక్క పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి కష్టమొచ్చిన ఎల్లవేళలా సంప్రదించ వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, చింతలపల్లి గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు బొంకూరి మరియా, అల్లకొండ బాలస్వామి, బొంకూరి చందు, అల్లకొండ మహేష్, సుంచు రాకేష్, గొల్లమందల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మంత్రులు రాజేశం గౌడ్, నేరెల్ల ఆంజనేయులు



హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):
శాసన మండలిలో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి మొదటిసారిగా మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మాజీ మంత్రులు రాజేశం గౌడ్, నేరెల్ల ఆంజనేయులు అభినందించ్చారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులకు అందాల్సిన మందులు, ఇతర సౌకర్యాల పట్ల తగిన శ్రద్ద తీసుకోవాలను కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

గొల్లపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం బిబిరాజుపల్లె అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం సూపర్వైజర్ మామిడాల జ్యోతి, ఆధ్వర్యంలో మూడు సంవత్సరములు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు అక్షరాభ్యాస కార్యక్రమం ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలామృతం ఎగ్స్ ఆరునెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాని సూపర్వైజర్ మామిడాల జ్యోతి, అంగన్వాడి టీచర్ సాయిలత, ఆశవర్కర్లు, బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

ఎల్కతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):






హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పుట్టిన రోజు సందర్భంగా అతనికి జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన శుభాకాం క్షలు తెలుపుతూ భాస్కర్ ఇలాంటి పదవులు ఎన్నో అనుభవిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు అలాగే రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రక్షణ సమితి స్టేట్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఆరె కుల సంగం అధ్యక్షులు మిత్రులు, శ్రేయోభిలాషులు, శుభాకాంక్షలు తెలిపారు.

# అజరామరం ఆ గానం

**ఫిబ్రవరి 11 ఘంటసాల వర్ధంతి**

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న దక్కడం పట్ల హర్షం

**వ్యక్తం చేసిన మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు**



జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):
ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేకించి తెలంగాణకు దక్కిన గౌరవం అని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డకు అత్యున్నత పురస్కారం లభించడంతో మేము గర్వపడుతున్నామన్నారు. దేశం కోసం ఎంతో సేవ చేసిన పీవీ నర్సింహారావును కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరిస్తే రాజకీయాలకు అతీతంగా దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారం అందించిన మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పోచ మల్లు, ఎడమల వెంకన్న, కొత్తకొండ బలాన్న, బోందుకురి శ్రీనివాస్, బోగ దేవన్న, సంపత్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని బీటీ రోడ్డు పనులు

**అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కు**

**ఎంపీపీ సమ్మిరెడ్డి ఆగ్రహం**

వేలేర్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):




వేలేర్మండల కేంద్రంలో ఐటిడిఏ నిధుల నుంచి 12 కోట్ల రూపాయలు మంజూర అయినాయి కానీ టెండర్లు అయి పని మొదలు పెట్టి కాంట్రాక్టర్లు పనులు చేస్తున్న అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యత లేకుండా బీటీ రోడ్డు పనులు చేస్తున్నారని వేలేరు ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం శిలాఫల్కం పెట్టకుండా స్థానిక ప్రజాప్రతినిధులను పిలవకుండా ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారని ఎంతో కష్టంతో నిధులు వస్తే కాంట్రాక్టర్ మరియు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిపై గతంలో కూడా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన స్పందించలేదని ఇప్పుడైనా జిల్లా కలెక్టర్ పట్టించుకోని కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి రెడ్డి డిమాండ్ చేశారు.

# కువైట్ కాంగ్రెస్ నాయకురాలికి అభినందన

**ఐఎల్ఓ హక్కుల పుస్తకం బహుకరణ**

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి), ప్రవాస భారతీయుల విభాగం (ఎన్నారై సెల్), కువైట్ కో-కన్వీనర్ గా ఇటీవల నియమితులైన కళ్యాణి చొప్పల ను తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి శనివారం హైదరాబాద్ లో అభినందించారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) వారు ప్రచురించిన వలస కార్మికుల హక్కుల పుస్తకాన్ని ఈ సందర్భంగా వారు ఆమెకు బహుకరించారు. సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ%ా%. గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అనేది తాత్కాలిక బడ్జెట్ కాబట్టి రెండు మూడు నెలల్లో ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్ లో ప్రభుత్వం తగిన నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కోరారు.

# బడ్జెట్లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షం..

**టీ జీ యూ యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు.**

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్స రానికి గాను గురువారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు గతం కంటే ఇప్పుడు పెరగడాన్ని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ జీ యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని తెలిపారు. 275891 కోట్ల బడ్జెట్ లో 21389 కోట్లు 7.75 శాతం విద్యారంగానికి కేటాయించడం, గత సంవత్సరం 6.7శాతం మాత్రమే కేటాయిం చారని, పాఠశాల విద్యకు 17931.42 కోట్లు గత సం. 16092 కోట్లు, ఉన్నత విద్యకు 2959.10 కోట్లు, 3001 కోట్లు, సాంకేతిక విద్యకు 487.64 కోట్లు కేటాయించారని మొత్తంగా విద్యారంగానికి కేటాయింపులు పెరిగినప్పటికీ కాంగ్రెస్ మానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా 15% కెటాయించలేకపోయారని, అయితే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కెటాయించటం హర్షణీయని, మెగా డియస్సీ నిర్వహించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్రూమ్లు ఏర్పాటు చేస్తామని నిర్ణయించటం, ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు ప్రతిపాదించడం మంచి నిర్ణయమని, ఈ పాఠశాలలు మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైనచోట అదనంగా ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్ గా మార్చి అభివృద్ధి చేయాలని ఇప్పుడిస్తున్న ఐదు శాతం ఐ.ఆర్. మరో 25 శాతం కలిపి 30 శాతం ఇవ్వాలని కోరారు.

# పివి నర్శింహారావుకు భారతరత్న అవార్డు సంతోషదాయకం

**సీనియర్ సిటిజన్స్**

కాగజ్ నగర్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):

మాజీ ప్రధాని, బహు భాషాకోవిదుడు, రాజకీయ చతురుడు, ఆర్థికవేత్త, మేధావి, తెలుగువాడైన పి.వి. నర్శింహారావు కు అత్యున్నత కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు డిక్లేర్ చేయడం భారతీయులకు ముఖ్యంగా తెలంగాణా ప్రజలకు అత్యంత సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా తెలంగాణా రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కార్యవర్గం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్శింహారావు, కార్యదర్శి మార్త సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాల

## గుండేటి సతీష్ నేత



ఎల్కతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9 నాడే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయి రెండు నెలలు గడిచిన రుణమాఫీ ఉసెత్తని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపించిన ఎల్కతుర్తి మండలం సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్ నేత పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి అయినా కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రైతు భరోసా కింద ఎకరానికి 15,000 రూపాయలు ఇస్తామనిమాట ఇచ్చి ఎన్నికల తర్వాత పాత పద్ధతిలోనే యాసంగి పంటకు 5,000 రూపాయలు డిసెంబర్ నెల చివరిలోగా వేస్తామన్న ముఖ్యమంత్రి డిసెంబర్ నెల గడిచి జనవరి నెల పూర్తయి ఫిబ్రవరి వచ్చినా కూడా ఇంత వరకు రైతుబంధు నిధులు పూర్తి స్థాయిలో జమ చేయని ప్రభుత్వం కేవలం 3 ఎకరాల వరకే రైతుల ఖాతాలో జమ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంద ని ఈ అసమర్థ ప్రభుత్వం.గత ప్రభుత్వం ఆసరా పెన్షన్ పథకాన్ని 2,016 రూపాయలు అమలు చేస్తే మేము అధికారం లోకి వస్తే 4,000 ల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకపోవడం గమనార్హం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 నాడు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వంటింటి గ్యాస్ సిలిండర్ పై 500 కే ఇస్తామని నివాస గృహాలకు 200 ల యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని రెండు నెలలు పూర్తి అయిన ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ఊసే ఎత్తకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం ఏ గ్యారెంటీలైతే ఇచ్చి అధికారంలోకి వచ్చిందో తెలంగాణ ప్రజలందరికీ ఆ ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజల కోసం.మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఉద్యమిస్తామని తెలిపారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి బాటలో నడిచింది. ఇప్పుడు ఈ ప్రభుత్వ పనితీరును చూస్తున్న ప్రజలు వాడ వాడలా చర్చించుకుంటున్నారని హామీలకు నమ్మి ఓటు వేశామని నివ్వెర పోతున్నారు. మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందరగా అమలు చేయాలని ప్రభుత్వానికి ప్రజల పక్షాన సతీష్ విజ్ఞప్తి చేశారు.

# లచ్చక్క పేట గ్రామంలో గావ్ చలో అభియాన్

## పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి

జగిత్యాల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):

"గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం లచ్చకపేట గ్రామంలో ప్రవాసి కార్యకర్తగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా పిలుపుమేరకు"గావ్ చలో బస్తీ చలో" అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో పాల్గొని గ్రామంలోని వివిధ సంఘ నాయకులు మరియు అంగన్వాడి టీచర్స్ మరియు మహిళ సంఘ సభ్యులను మరియు పి ఎం ఈ జిపి ద్వారా లబ్ధి పొంది స్వయం ఉపాధి పొందుతున్న ఉన్నవారు ఆదర్శ రైతు మరియు పాడి రైతులను కలిసి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి గ్రామంలోని సమస్యలుస్థితిగతుల గురించి చర్చించడం జరిగింది. గ్రామంలోని బూత్ కమిటీ సభ్యులతో కలిసి కమిటీ మీటింగ్ లో పాల్గొని బూత్ కమిటీ కార్యకర్తలతో కలిసి ముచ్చటించడం జరిగింది. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సంస్కరణలు, ప్రభుత్వ పథకాలు,సంక్షేమ పథకాల పై చర్చ మండలం లోని సమస్యలు గ్రామాల్లో భాజపా పటిష్టత స్థితి గతులు కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను కల్పించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై చర్చలు దృష్టి సారించడం .గ్రామస్థులతో నేరుగా సంబంధాలు ఏర్పరచుకోవడం మరియు వారి మనోవేదనలను పరిష్కరించడం ద్వారా అట్టడుగు స్థాయిలో పార్టీ ఉనికిని బలోపేతం చేయడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యం అనీ కేంద్ర ప్రభుత్వం



విధానాలు మరియు కార్యక్రమాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రోత్సహించడానికి వాటి గురించి అవగాహన కల్పించవలసిన బాధ్యత కార్యకర్తలదే అని గుర్తు చేసి గ్రామస్థాయిలో భాజపా బలోపేతానికి ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంగపూర్ మండల యువ మోర్చా అధ్యక్షులు దిటి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజు, బూత్ అధ్యక్షులు భూమేష్, వెంకట్ రెడ్డి, రాకేష్, చెట్లపెల్లి భాస్కర్, బొడ్డుపల్లి రాజు, ఎగే రాజు, దామెర జీవన్, గోపిన వేణి సంతోష్, లెక్కల సందీప్, సరిత, నీరజ, రమ, రజిత, యమునా, లత మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ అలుమ్నిలో సీపీఆర్ పై అవేర్నెస్ క్యాంప్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



గాంధీ అలుమ్ని ఆడిటోరియంలో గత రెండు రోజులుగా జరుగుతున్న సీపీఆర్ ( కార్డియో పల్మనరీ రెస్యూ్యటేషన్) ట్రైనింగ్ క్యాంపు శనివారం ముగిసింది. పోలీసులు, నర్సింగ్ స్టూడెంట్స్,ఎన్.సీ.సీ క్యాడెట్లు మొత్తం 4100 మంది ఎమర్జెన్సీలో గుండెపోటుకు గురైన బాధితులకు సీపీఆర్ ఎలా చేయాలో నేర్చుకున్నారు. గాంధీ అలుమ్ని అసోసియేషన్, గ్లోబల్ అలయెన్స్, జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన క్యాంపులో అలుమ్నీ ప్రెసిడెంట్ డా. జీ.ఆర్. లింగమూర్తి, సెక్రటరీ డా. వెంకటరత్నం, డా. నాగార్జున చక్రవర్తి, డెన్నిస్ మెకాలే (చికాగో), డా. విశ్వారెడ్డి పాల్గొన్నారు.

# బన్సీలాల్ పేటలో ఎమ్మార్పీఎస్ నేత జయంతి



సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దివంగత కొండూరు రాజఎల్లయ్య జయంతి కార్యక్రమాన్ని శనివారం బన్సీలాల్ పేట డివిజన్ బండమైసమ్మ నగర్ లో నిర్వహించారు. ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి, యువ మోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి లు కార్యక్రమానికి హజరై రాజఎల్లయ్య కు నివాళులు అర్పించారు.బన్సీలాల్ పేట డివిజన్ సీసీ నగర్ లో మరణించిన బీజేపీ సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్, వై.సురేశ్ కుమార్ ల మాతృమూర్తి వై.రాజమణి ఇంటికి వెళ్ళి, ఫ్యామిలీ మెంబర్స్ ను ఓదార్చి, సానుభూతి తెలిపారు.

# ఉరి వేసుకొని 'సూత్రపు రాజు' మృతి

వేలేరు ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



వేలేరు మండలం కేంద్రంలో ఎస్సై హరిత తెలిపిన వివరాల ప్రకారం వేలేర్ గ్రామానికి చెందిన సూత్రపు రాజు వయస్సు 42 సంవత్సరాలు ఆర్థిక పరిస్థితులతో శనివారం సాయంత్రం తన ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన రాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదు.

# గాంధీ ఫోర్త్ క్లాస్ సిబ్బంది సమస్యలను పరిష్కరించండి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



గాంధీ ఆసుపత్రి లోని ఫోర్త్ క్లాస్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గాంధీ ఆసుప్రతి ఐఎన్టీయూసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు కు విజ్ఞప్తి చేశారు. గత 4 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన కమిటీ నాయకులు శనివారం సూపరింటెండెంట్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల శ్రీనివాస్, గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ ఎం. శివకుమార్, కె.రాములు, వెంకటరత్నం, అంజయ్య, ఎన్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవసత్తు ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



మృతుడు రొయ్యల గణేష్, లక్ష్మీనారాయణ తండ్రి తిమ్మాపూర్ గ్రామం, మోర్తాడ్ మండలం కు చెందిన వ్యక్తి తేది: 08.02.2024 శుక్రవారం ఉదయము 11:00 గంటలకు అతని తమ్ముడు అవసరం నిమిత్తం తిమ్మాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో నీళ్ల కోసమని దిగాగా ప్రమాదవశాత్తు కాలు జారి పడగ అతణ్ణి కాపాడబోయి మృతుడు అట్టి నీళ్లలో కొట్టుకు పోయినాడు. తర్వత శనివారం రోజున తేది:10.02.2024 ఉదయము 09:00 గంటలకు ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో మృత్యుదేహం లభ్యమవ్వగా అట్టి మృత్యుడి తల్లి రొయ్యల గోదావరి భర్త లక్ష్మీనారాయణ ఫిర్యాదు ఇవ్వగా ఏఎస్ఐ రామయ్య కేసు నమోదు చేసి శవపంచనామ నిర్వహించనైనది.

# రాష్ట్రస్థాయి పోటీలకు పెయింటింగ్ విభాగంలో ఎంపికైన 'అల్లె హర్షిత'

కోరుట్ల ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నుండి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కాగా పెయింటింగ్ విభాగం నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు కోరుట్ల పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ లో చదువుతున్న అల్లె హర్షిత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలాజీ దామోదర్ తెలిపారు. కాగా జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున 12 మందిని, న్యాయనిర్ణీతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన హర్షితను ఈ సందర్భంగా కరస్పాండెంట్ దామోదర్, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

# కవితా రచనలో ఎంపికయిన ఎల్. వర్షిత




మొగుళ్లపల్లి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగుళ్లపల్లి మండలంలో మండల స్థాయి సృజనాత్మక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కవితా రచన అంశంలో నీటి పొదుపు అనే అంశంపై కవిత రచన చేసినందుకు జెడ్ పి హెచ్ ఎస్ రంగాపూర్ పాఠశాల విద్యార్థిని ఎల్. వర్షిత మొదటి స్థానాన్ని సంపాదించి జిల్లా స్థాయికి ఎంపికయింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్స్ గా వ్యవహరించిన రఘు శర్మ ను కూడా అభినందించారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజకు రావాలని బండి సంజయ్‌కు ఆహ్వానం

చిగురుమామిడి ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపుర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం జరగబోయే ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి రావాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ను కరీంనగర్ లో కొండాపూర్ గ్రామ గౌడ కులస్తులు కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడిపల్లి శ్రీనివాస్, బుర్ర తిరుపతి గుడాల సంపతి, మార్క రాజ్ కుమార్, పైడిపల్లి మల్లేశం, తోడేటి శ్రీనివాస్, గౌడ సంఘం పెద్దలు కలిశారు.

# అండర్-19 ప్రపంచ కప్‌లో టీమిండియానే కింగ్




అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా సవాలును ఎదుర్కోనుంది. ఇప్పటి వరకు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్‌ను భారత్ 5 సార్లు గెలుచుకుంది. ఇది కాకుండా టీమ్ ఇండియా 8 సార్లు అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఆడింది. అంటే ఇప్పటివరకు అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ 5 సార్లు గెలుపొందగా, 3 సార్లు ఓటమిని చవిచూసింది. రికార్డు స్థాయిలో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనే ఉద్దేశ్యంతో భారత జట్టు ఆస్ట్రేలియాతో తలపడనుంది. అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2000లో భారత జట్టు తొలిసారి విజేతగా నిలిచింది. ఆ సమయంలో భారత జట్టు కెప్టెన్‌గా మహ్మద్ కైఫ్ ఉన్నాడు. ఆ తర్వాత, టీం ఇండియా అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ 2006 ఫైనల్‌కు చేరుకుంది. అయితే టైటిల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. విరాట్ కోహ్లీ సారథ్యంలోని జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2008ని గెలుచుకుంది. ఆ తర్వాత 2012లో భారత జట్టు మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్ముక్త్ చంద్ పనిచేశాడు. ఇషాన్ కిషన్ నేతృత్వంలోని జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరినా టైటిల్ గెలవలేకపోయింది. ఆ తర్వాత అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2018లో భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంది. పృథ్వీ షా కెప్టెన్సీలో ఉన్న టీమిండియా ఈసారి ఎలాంటి పొరపాట్లు చేయలేదు. ఈ విధంగా రికార్డు స్థాయిలో నాలుగోసారి భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2022లో భారత జట్టు ఐదోసారి విజేతగా నిలిచింది. ఆ సమయంలో టీమ్ ఇండియాకు యష్ ధుల్ నాయకత్వం వహించాడు. అయితే, మరోసారి భారత జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి టీమ్ ఇండియా కమాండ్ ఉదయ్ సహారన్ చేతిలో ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్లో భారత జట్టు విజయం సాధిస్తే అది ఆరో టైటిల్‌గా రికార్డులకెక్కుతుంది.

## స్క్వాడ్‌లు:

భారత్: ఆదర్శ్ సింగ్, అర్షిన్ కులకర్ణి, ప్రియాంషు మోలియా, ఉదయ్ సహారన్(కెప్టెన్), సచిన్ దాస్, ముషీర్ ఖాన్, అరవెల్లి అవనీష్(కీపర్), మురుగన్ అభిషేక్, రాజ్ లింబాని, సౌమీ పాండే, ఆరాధ్య శుక్లా, అన్ష్ గోసాయి, నమన్ గోసాయి, ధనుష్ గౌడ తివారీ, రుద్ర పటేల్, ప్రేమ్ దేవ్కర్, మహమ్మద్ అమన్, ఇన్నేష్ మహాజన్.

ఆస్ట్రేలియా: హ్యారీ డిక్సన్, హర్జాస్ సింగ్, సామ్ కాన్నాస్, హ్యూ వీబ్జెన్(కెప్టెన్), ఆలివర్ పీక్, లాచ్లాన్ ఐట్కెన్(కీపర్), రాఫ్ మాక్‌మిల్లన్, చార్లీ ఆండర్సన్, హర్కీరత్ బజ్వా, మహ్లీ బార్డ్‌మాన్, కల్లమ్ విడ్లర్, ర్యాన్ హిక్స్, టామ్ కాంప్‌బెల్, టామ్ స్ట్రేకర్, ఐడాన్ ఓ కానర్, కోరీ వాస్లీ.

prajamantalau daily pages (11-02-24)_times of varha main (13-2).qxd 2/11/2024 5:24 AM Page 6



# దేవర చిత్రంలో శృతి మరాటే



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# వెన్నెల కిశోర్ హీరోగా చారి 111




టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111'. తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఫిబ్రవరి 12న సోషల్ మీడియా వేదికగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక పోస్టర్ కూడా విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే ఓ సీటిలో అనుమానాస్పద ఘటనలు జరుగుతుంటాయి. అవి చేధించే రహస్య గూఢచారి పాత్రలో వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిశోర్ సీక్రెట్ స్పైగా కనిపించనుండగా.. మురళి శర్మ స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు. ఈ సినిమాను బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తుంది.

# మెగాస్టార్‌కు గవర్నర్ అభినందనలు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనంగా సన్మానించారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పద్మవిభూషణ్ వరించిన సందర్భంగా చిరంజీవికి రాజ్‌భవన్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. తన సతీమణి సురేఖతో కలిసి రాజ్‌భవన్ వచ్చిన చిరంజీవి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ దంపతులు చిరంజీవికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భూతద్ధం భాస్కర్ నారాయణ పాత్రలో శివ



టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 31వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు ఉండగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. కర్ణాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ హత్యలు ఎవరు చేశారు అని కనిపెట్టే డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్రలో శివ కందుకూరి నటిస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్‌గా రానున్న ట్రైలర్ ప్రస్తుతం యుట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

## శ్రద్ధాదాస్ అందాల ఆరబోత



అటు హిందీలోనూ, ఇటు దక్షిణాదిలోనూ బిజీగా వున్న నటీమణుల్లో శ్రద్ధ దాస్ ఒకరు. 2008లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' అనే తెలుగుసినిమాతో వెండితెరపైకి ఆరంగేట్రం చేసిన శ్రద్ధ దాస్ ఇప్పటివరకు సుమారు 40 సినిమాలకిపైగా వివిధ భాషల్లో చేసింది. అందులో ఎక్కువగా దక్షిణాదికి చెందినవే. సినిమాలతో పాటుగా శ్రద్ధ కొన్ని వెబ్ సిరీస్ లలో కూడా నటించింది. మాస్ కమ్యూనికేషన్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రద్ధ దాస్ ఎప్పుడూ సామజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన అభిమానులకి అప్పుడప్పుడు స్పెషల్ ఫోటోషూట్ చేస్తూ కనువిందు చేస్తూ ఉంటుంది. ముంబైలో పుట్టి, అక్కడే పెరిగిన శ్రద్ధ దాస్ తల్లిదండ్రులు బెంగాల్ కి చెందిన వారు. అందుకే చిన్నప్పుడు ఎక్కువగా బెంగాల్ వెళుతూ ఉండేదానిని అని చెపుతూ ఉంటుంది శ్రద్ధ దాస్.

## సితార పేరుతో నకిలీ ఇన్‌స్టా

### పోలీసలకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్‌తో అలరించింది.

## గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి



బాలీవుడ్ విలక్షణ నటుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్యం విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి1976లో మృగయా చిత్రంతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయన ఖాతాలో మరో రెండు జాతీయ అవార్డులు కూడా ఉన్నాయి. తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలో లీలాధర స్వామిగా నటించారు. తాజాగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

## ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే విరాట్ కోహ్లీపై నా దృష్టిపడింది!



భారత జట్టుకు ఎంఎస్ ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే తన దృష్టి విరాట్ కోహ్లీపై పడిందని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. భవిష్యత్తులో నువ్ కెప్టెన్సీ చేపట్టాల్సి ఉంటుందని, ప్రతి అంశాన్నీ పరిశీలించు అని కోహ్లీతో చెప్పినట్లు రవిశాస్త్రి పేర్కొన్నాడు. అప్పటికి విరాట్ తనకు ఇంకా సానబెట్టని వజ్రంలా కనిపించాడని చెప్పాడు. భారత జట్టు డైరక్టర్‌గా 2014లో రవిశాస్త్రి సేవలందించాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. విరాట్ కెప్టెన్సీలో విదేశీ గడ్డపై భారత్ అద్భుత విజయాలు సాధించడంలో రవిశాస్త్రి కీలక పాత్ర పోషించాడు. ఇటీవల మైఖేల్ అథర్టన్‌కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రవిశాస్త్రి పలు విషయాలపై స్పందించాడు. టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ, జస్ప్రీత్ బుమ్రా ప్రయాణంను గుర్తుచేసుకున్నాడు. 'భారత జట్టుకు ఎంఎస్ ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే కోహ్లీపై నా దృష్టి పడింది. నేను హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న రెండో నెలలోనే కోహ్లీకి ఓ విషయం చెప్పా. "భవిష్యత్తులో నువ్ కెప్టెన్సీ చేపట్టాల్సి ఉంటుంది. ప్రతి అంశాన్నీ పరిశీలించు, కెప్టెన్సీకి సిద్ధంగా ఉండు" అని కోహ్లీతో అన్నా. అప్పటికి అతడు నాకు సానబెట్టని వజ్రంలా కనిపించాడు. కెప్టెన్సీ తర్వాత కోహ్లీ టెస్టు క్రికెట్‌పై పూర్తి దృష్టిసారించాడు. క్లిష్టమైన పిచ్‌లపై కూడా జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. ప్రత్యర్థి ఎవరైనా దూకుడుగా వ్యవహరించాం. మంచి ఫలితాలు వచ్చాయి' అని రవిశాస్త్రి చెప్పాడు. రవిశాస్త్రి, విరాట్ కోహ్లీ మంచి ఫలితాలు సాధించారు. స్వదేశంలోనే కాదు విదేశీ గడ్డపై కూడా టెస్ట్ సిరీసులు గెలిచారు. దాంతో రవిశాస్త్రి రెండోసారి కూడా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. రవిశాస్త్రి స్వయంగా తప్పుకోవడంతో అతడి స్థానంలో రాహుల్ ద్రవిడ్ వచ్చాడు. అయితే రవిశాస్త్రి, కోహ్లీలు ఐసీసీ ట్రోఫీలు మాత్రం గెలవలేకపోయారు. ప్రస్తుతం కోహ్లీ జట్టుకు దూరంగా ఉన్నాడు. వ్యక్తిగత కారణాలతో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో టెస్టు సిరీస్‌కు దూరమైన కోహ్లీ నిర్ణయాన్ని తాము గౌరవిస్తామని బీసీసీఐ వెల్లడించింది.

## విరాట్ కోహ్లీ నిర్ణయాన్ని గౌరవిస్తాం: బీసీసీఐ

ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. ముందే అనుకున్నట్లుగానే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని తాము గౌరవిస్తాం అని బీసీసీఐ తెలిపింది. మొదటి రెండు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ ఎంపికయినా.. ఆపై తప్పుకున్న విషయం తెలిసిందే. దాంతో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ దూరమయ్యాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు విరాట్ కోహ్లీ జట్టుకు ఎంపికయ్యాడు. సిరీస్ ఆరంభ మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు కూడా వచ్చాడు. అయితే అదే రోజు రాత్రి ఇంటికి తిరిగి పయనమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో విరాట్ జట్టు నుంచి తప్పుకున్నాడని బీసీసీఐ పేర్కొంది. చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు కూడా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని బోర్డు పూర్తిగా గౌరవిస్తుందని, పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది. విరాట్ స్థానంలో రజత్ పటిదార్ జట్టులోకి వచ్చాడు. ఉప్పల్ టెస్టులో చోటు దక్కకపోయినా.. విశాఖ టెస్టులో అవకాశం దక్కించుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7 నుంచి ఐదవ టెస్టు ధర్మశాలలో జరగనుంది. తొలి టెస్టులో ఇంగ్లండ్ విజయం సాధించగా.. రెండో మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్-ఇంగ్లండ్ 1-1తో సమంగా నిలిచాయి.

## రికార్డు ధరతో ఐపీఎల్‌లోకి రువారీ షమర్ జోసెఫ్



ఐపీఎల్ 17వ ఎడిషన్ ప్రారంభానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఈ ధనాధన్ క్రికెట్ టోర్నమెంట్ మార్చి నుండి మే వరకు జరుగుతుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు ప్రిపరేషన్‌లో నిమగ్నమై ఉన్నాయి. అయితే ఆటగాళ్ల గాయాలు ఫ్రాంచైజీలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. గాయపడిన ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్ల ఎంపిక టీమ్ మేనేజ్‌మెంట్లకు తలకు మించిన భారమవుతోంది. ఇదిలా ఉంటే ఐపీఎల్ ప్రారంభానికి ముందు గాయపడిన లక్నో స్టార్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ స్థానంలో వెస్టిండీస్ జట్టు నయా సెన్సేషన్, గబ్బా టెస్టు హీరో రువారీ షమర్ జోసెఫ్ ను జట్టులోకి తీసుకున్నారు. ఇటీవల గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు రెండవ ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు జోసెఫ్. దీంతో 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆస్ట్రేలియాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు విజయం సాధించింది. అప్పటి నుండి ఈ విండీస్ బౌలర్ పేరు మార్మోగిపోతోంది. త్వరలోనే అతనిని ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే ఐపిఎల్‌లో చూడవచ్చని అభిమానులు ఆశించారు. ఇప్పుడు అదే జరిగింది. షామర్ జోసెఫ్ ఇప్పుడు %ఖూా% 2024లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఆడబోతున్నాడు. మార్క్ వుడ్ స్థానంలో జోసెఫ్ లక్నో జట్టులోకి వచ్చాడు. ఇందుకోసం జోసెఫ్ రూ.3 కోట్లు అందుకున్నారు. జోసెఫ్‌కి ఇది తొలి ఐపీఎల్ సీజన్. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో షమర్ జోసెఫ్ కూడా తన టెస్టు అరంగేట్రం చేసాడు మరియు కేవలం రెండు టెస్ట్ మ్యాచ్‌ల తర్వాత ఓవర్ నైట్ హీరోగా మారిపోయాడు. షమర్ జోసెఫ్ తన కెరీర్‌లో తొలి బంతికే స్టీవ్ స్మిత్‌ను అవుట్ చేశాడు. దీని తర్వాత జోసెఫ్ అదే ఇన్నింగ్స్‌లో మరో 4 వికెట్లు పడగొట్టాడు. అయితే అంతకంటే ముందే జోసెఫ్ కూడా 11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. కాలికి దెబ్బ తగిలినా ఆస్ట్రేలియా భీకర బౌలర్లను ఎదుర్కొంటూ 36 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఒకే ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు తీసి ఫేమస్ అయ్యాడు.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్ వచ్చింది. యూఏఈ చెందిన ఎతిహాద్ ఎయిర్‌వేస్.. సీఎస్‌కేతో ఒప్పందం కుదుర్చుకుంది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యానికి సంబధించిన జెర్సీని ఆవిష్కరించారు. ముందుగా చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ జెర్సీని లాంచ్ చేశారు. కెప్టెన్ కూల్ ఈవెంట్‌లో భాగం కాలేదు కానీ.. అతని జెర్సీని మాత్రం ఆవిష్కరించారు. కొంతమంది సీఎస్‌కే ఆటగాళ్లు ఎతిహాద్ లోగో ఉన్న కొత్త జెర్సీని వేసుకున్నారు. ఇందుకు సంబందించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అయ్యాయి. చెన్నై సూపర్ కింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథన్ కొత్త ఒప్పందం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం సాంప్రదాయ స్పాన్సర్‌షిప్ కంటే గొప్పదని పేర్కొన్నారు. 'చెన్నై సూపర్ కింగ్స్‌ను మా స్పోర్ట్స్ పోర్ట్‌ఫోలి యోకు స్వాగతిస్తున్నాం. ఈ రోజు అసాధారణమైన ప్రయాణం ప్రారంభమైనట్లు ఉంది. మా సహకారం స్పాన్సర్‌షిప్‌కు మించినది. భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్న అభిమానం నమ్మశక్యం కానిది. ఈ దేశంలో ఆటను ప్రేమించడం, నిజమైన అభిరుచిని కలిగి ఉండటం అంటే ఏమిటో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను చూస్తే తెలుస్తుంది' అని ఎతిహాద్ ఎయిర్‌వేస్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ అరిక్ డి అన్నారు. ఐపీఎల్ 2023లో మోకాలి నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడిన ఎంఎస్ ధోనీ.. టోర్నీ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న మహీ.. గత రెండు నెలలుగా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. ఐపీఎల్ 2024 కోసం ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ను ప్రారంభించాడు. ఐదుసార్లు సీఎస్‌కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ.. ముంబై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో సమంగా నిలిచాడు. ఈ ఏడాది సీఎస్‌కే టైటిల్ గెలిస్తే.. రికార్డు నెలకొల్పుతాడు.

# ఇంగ్లండ్‌తో చివరి 3 టెస్టులకు ఆకాష్ దీప్!

ఫిబ్రవరి 15 నుంచి భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు జరగనుంది. రాజ్‌కోట్‌లో ఇరు జట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం ఈ టెస్టు సిరీస్ 1-1తో సమంగా ఉంది. హైదరాబాద్ టెస్టులో బ్రిటీష్ జట్టు భారత్‌ను ఓడించింది. ఆ తర్వాత విశాఖపట్నంలో బెన్ స్టోక్స్ సారథ్యంలోని బ్రిటీష్ టీంపై టీమిండియా ఘన విజయం సాధించింది. అయితే, ఇంగ్లండ్‌తో జరిగిన చివరి 3 టెస్ట్ మ్యాచ్‌లకు ఆకాష్ దీప్‌ను టీమ్ ఇండియాలో భాగంగా తీసుకున్నారు. అంటే, ఇంగ్లండ్‌తో జరగనున్న మిగిలిన 3 టెస్టు మ్యాచ్‌లలో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆకాష్ దీప్ కూడా భాగం కావచ్చని తెలుస్తోంది. యల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో పాటు, ఆకాష్ దీప్ రెస్ట్ ఆఫ్ ఇండియా, బెంగాల్ దేశవాళీ క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో ఆకాశ్ దీప్ 3.04 ఎకానమీ, 23.18 సగటుతో 103 మంది ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లను తన బాధితులుగా మార్చాడని గణాంకాలు చెబుతున్నాయి. ఒక ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన ఫీట్‌ను ఈ యువ బౌలర్ 4 సార్లు సాధించాడు. కాగా, ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన ఘనత ఒక్కసారి మాత్రమే తన పేరులో చేరింది. ఇది కాకుండా, ఆకాష్ దీప్ 28 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడాడు. ఆకాష్ దీప్ లిస్ట్-ఏ మ్యాచ్‌లలో 24.50 సగటు, 30.4 స్ట్రైక్ రేట్‌తో 42 వికెట్లు తీశాడు. ఇది కాకుండా, 41 %ు%20 మ్యాచ్‌లలో, అతను 7.52 ఎకానమీ, 18.1 స్ట్రైక్ రేట్‌తో 48 మంది ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లను తన బాధితులుగా మార్చాడు. ఇటీవల ఆకాశ్ దీప్ ఇంగ్లండ్ లయన్స్‌తో తలపడ్డాడు. ఆకాశ్ దీప్ ఇంగ్లండ్ లయన్స్ తో ఆడిన 3 మ్యాచ్ ల్లో 13 వికెట్లు తీశాడు. అయితే, ఇంగ్లండ్‌తో జరిగే ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆకాశ్ దీప్ చోటు దక్కించుకుంటాడా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, కెఎల్ రాహుల్‌లి, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (కీపర్), కెఎస్ భరత్ (కీపర్), ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజాలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్. సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్.



## టీమిండియా నయావాల్ రికార్డుల మోత



జైపూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు కెవిన్ (0), హార్విక్ దేశాయ్ (21) తొందరగానే ఔటవగా, ఆ తర్వాత విశ్వరాజ్ జడేజా 22 పరుగులు చేసి వికెట్‌ను సమర్పించుకున్నాడు. ఈ దశలో బరిలోకి దిగిన టీమిండియా నయా వాల్ ఛెతేశ్వర్ పుజారా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆడితూచి బ్యాటింగ్ చేయడంతోపాటు జట్టును తొలి షాక్ నుంచి గట్టెక్కించిన పుజారా.. షెల్డన్ జాక్సన్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 230 బంతులు ఎదుర్కొన్న ఛెతేశ్వర్ పుజారా 9 ఫోర్లతో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. విశేషమేమిటంటే.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చతేశ్వర్ పుజారాకి ఇది 62వ సెంచరీ కావడం గమనార్హం. దీంతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయుల జాబితాలో పుజారా 3వ స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్స్ సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ అగ్రస్థానంలో ఉన్నారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సచిన్, సునీల్ గవాస్కర్ 81 సెంచరీలు చేశారు. 68 సెంచరీలు చేసిన ద్రవిడ్ 2వ స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు ఈ జాబితాలో 62వ సెంచరీతో పుజారా 3వ స్థానంలో నిలిచాడు.

ఈ మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా (110) సెంచరీ, షెల్డన్ జాక్సన్ (78) అజేయ అర్ధ సెంచరీతో సౌరాష్ట్ర జట్టు 89.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 242 పరుగులు చేసింది. రంజీల్లో పుజరా వరుస సెంచరీలతో దంచి కొడుతోన్నా.. బీసీసీఐ సెలక్టర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో టీమిండియా 5 టెస్టుల సిరీస్‌లో తలపడుతోంది. ఇప్పటికే రెండు టెస్టుల పూర్తయ్యాయి. ఫిబ్రవరి 15 నుంచి 3వ టెస్ట్ మొదలుకానుంది. అయితే, ఈ మూడు మ్యాచ్‌లకు విరాట్ అందుబాటులో లేడు. ఆయన స్థానంలో పుజారాను ఎంపిక చేస్తారని అంతా ఊహించారు. కానీ, తాజాగా భారత స్క్వాడ్‌ను ప్రకటించిన బీసీసీఐ.. మరోసారి ఈ సీనియర్ ప్లేయర్‌కు మొండిచేయినే చూపించింది. చివరి మూడు టెస్టులకు భారత జట్టు..

రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, కెఎల్ రాహుల్‌లి, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (కీపర్), కెఎస్ భరత్ (కీపర్), ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజాలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్. సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్.

## ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ అద్భుత ప్రదర్శన



ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో దేవదత్ పడిక్కల్ బ్యాట్ మండుతోంది. ప్రత్యర్థి బౌలర్లకు ఈ యువ బ్యాట్స్‌మెన్ సమస్యగా మారాడు. ముఖ్యంగా గత 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ అద్భుత ప్రదర్శన చేశాడు. గత 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ వరుసగా 193, 42, 31, 103, 65, 21, 150 పరుగులు చేసినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ విధంగా దేవదత్ పడికల్ 3 సార్లు సెంచరీ మార్కును దాటాడు. ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో ప్రకంపనలు సృష్టించిన దేవదత్ పడికల్.. పంజాబ్‌పై దేవదత్ పడికల్ 193 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత అతను గుజరాత్‌పై 42, 31 పరుగులు చేశాడు. మళ్లీ గోవాపై సెంచరీ మార్కును దాటాడు. గోవాపై దేవదత్ పడికల్ 103 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ లయన్స్‌పై 105 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో వరుసగా 65, 21 పరుగులు అందించాడు. కానీ, దేవదత్ పడికల్ బ్యాట్ ఇక్కడితో ఆగలేదు. ఇప్పుడు తమిళనాడుపై 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విధంగా, దేవదత్ పడికల్ నిరంతరం ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో భారీ స్కోర్లు చేస్తున్నాడని గణాంకాలు ధృవీకరిస్తున్నాయి. ఇటీవల, ఐపీఎల్ వేలానికి ముందు, దేవదత్ పడికల్ లక్నో సూపర్ జెయింట్‌లో భాగమయ్యాడు. కేఎల్ రాహుల్ నేతృత్వంలోని లక్నో సూపర్ జెయింట్స్ రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన దేవదత్ పడిక్కల్‌ను ట్రేడ్ చేసింది. దీనికి ముందు, దేవదత్ పడికల్ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో భాగంగా ఉన్నాడు. అయితే ఐపీఎల్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్‌కు శుభవార్త అందించాడు. ఐపీఎల్‌లో దేవదత్ పడికల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తే, కేఎల్ రాహుల్ జట్టు పని మరింత సులువుగా మారుతుంది. అదే సమయంలో, దేవదత్ పడికల్ ప్రత్యర్థి జట్లకు సమస్యలను సృష్టించవచ్చు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com